


శనివారం 6, జూన్ 2026 www.prajajyothinews.com పేజీలు :10

## సైదాపూర్‌లో ఏసీబీ దాడులు. రూ. 10 వేల లంచం తీసుకుంటూ సర్వేయర్, ప్రైవేట్ వ్యక్తుల అరెస్ట్

### హద్దులు చూపడానికి లంచం.. కటకటాల్లోకి సైదాపూర్ మండల సర్వేయర్!

సైదాపూర్, జూన్ 5, (ప్రజా జ్యోతి)



సైదాపూర్ మండల సర్వేయర్ కుమారస్వామి, లంచం తీసుకుంటుండగా అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు.భీమదేవరపల్లి మండలం, మాణిక్యాపూర్ గ్రామానికి చెందిన చుంచు మహేందర్ అనే రైతుకు సైదాపూర్ మండలం గుండ్లపల్లి శివారులో 3 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. ఆ భూమిని సర్వే చేసి, హద్దులు చూపించేందుకు సర్వేయర్ కుమారస్వామి రూ. 25,000 లంచం డిమాండ్ చేశారు.ఈ క్రమంలో బాధితుడు మొదట రూ. 5,000 లను యూపీఐ (ఫ్రూ×) ద్వారా చెల్లించగా

## ఆపన్న హస్తం కోసం ఎదురు చూపులు ఆర్థిక సాయం కోసం అర్జిస్తున్న చేతులు,

ఎండపల్లి జూన్ 5 ప్రజా జ్యోతి : నిరుపేద కుటుంబం ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తోంది. జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని గుల్లకోట గ్రామానికి చెందిన మర్రిపల్లి నాగలక్ష్మి రెండు రోజుల క్రితం పాము కాటుకు గురై ,ప్రస్తుతం జగిత్యాల లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది,మెరుగైన చికిత్సకోసంస్థోమతలేకపోయినాఅప్పుసప్పు చేసి ప్రత్యేకవైద్యనిపుణులను సంప్రదించారు.మెరుగైన చికిత్స ఖరీదైన వైద్యం అందించాలని వైద్యులు సూచించారు, రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబ పరిస్థితి,వారిది అభయమిచ్చేందుకు ఆపన్న హస్తం కోసం ఆ పేద కుటుంబం ఎదురుచూస్తుంది, సాయం చేసేవారు ఈ క్రింది ఫోన్ నెంబర్ 9949825340 ఫోన్ పే అలాగే గూగుల్ పే చేసి,తమకు తోచిన విధంగా సహకరించాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.





## పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

- అదనపు జిల్లా న్యాయమూర్తి కె. స్వప్న రాణి
- ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా
- జిల్లా కోర్టు ప్రాంగణంలో మొక్కల నాటకం
- అడవుల పరిరక్షణతోనే భావితరాలకు
- స్వచ్ఛమైన పర్యావరణం
- జిల్లావ్యాప్తంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో
- అవగాహన కార్యక్రమాలు, బైక్ ర్యాలీ నిర్వహణ

### రెండు రోజుల్లో మిగిలిన ధాన్యం

## పూర్తిస్థాయిలో తరలింపు

పెద్దపల్లి, జూన్ 5 ప్రజా జ్యోతి ; పెద్దపల్లి నియోజకవర్గంలోని కొనుగోలు కేంద్రాల్లో రైతులు విక్రయించిన వరి ధాన్యాన్ని పూర్తిస్థాయిలో తరలించేందుకు చర్యలు చేపట్టామని, చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు అన్నారు.శుక్రవారం పెద్దపల్లి పట్టణంలోని చీకురాయి రోడ్డులో ఉన్న రైస్‌మిల్లు గోదాములను, అక్కడ నిల్వ చేసిన వరి ధాన్యాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ నియోజకవర్గంలోని



### తల్లి పేరుతో మొక్కనాటండి..

## పర్యావరణాన్ని కాపాడండి

ఇల్లందకుంట, జూన్ 5(ప్రజాజ్యోతి): పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, తల్లి జ్ఞాపకార్థం ఒక మొక్కను నాటి సంరక్షించడం ద్వారా అమ్మకు గౌరవం ఇవ్వడంతో పాటు ప్రకృతిని కాపాడిన వారమవుతామని కరీంనగర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చిన "ఏక్ పెడ్ మా కే నామ్" కార్యక్రమంలో భాగం



# అగ్నికి ఆహుతైన టేకు వనం..
# ప్రభుత్వ సాయానికి రైతు విజ్ఞప్తి



**పెద్దపల్లి ప్రతినిధి , జూన్ 5 ప్రజా జ్యోతి;** పెద్దపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలో గురువారం రాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో సుమారు 3.12 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న టేకు వనం పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనలో రైతు కొండి కొమరయ్యకు భారీ ఆర్థిక నష్టం వాటిల్లింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం, కొమరయ్య 16 సంవత్సరాల క్రితం సుమారు రూ. 40 లక్షల పెట్టుబడితో తన వ్యవసాయ భూమిలో 2,300 టేకు మొక్కలను నాటారు. ఎన్నో ఏళ్లుగా సంరక్షిస్తూ పెంచుకున్న ఈ టేకు వనం గురువారం రాత్రి అకస్మాత్తుగా చెలరేగిన మంటల కారణంగా పూర్తిగా కాలిపోయింది. అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. ఈ ఘటనలో సుమారు రూ. 1 కోటి మేర ఆస్తి నష్టం సంభవించినట్లు ప్రాథమిక అంచనాలు వెల్లడిస్తున్నాయి. జీవితకాల శ్రమతో పెంచుకున్న టేకు వనం క్షణాల్లో బూడిద కావడంతో రైతు కుటుంబం తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. ప్రభుత్వ అధికారులు సంఘటనా స్థలాన్ని సందర్శించి నష్టాన్ని సమగ్రంగా అంచనా వేసి, తగిన పరిహారం అందించి తమకు న్యాయం చేయాలని బాధిత రైతు కొండి కొమరయ్య ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక రైతులు, గ్రామస్తులు కూడా బాధిత కుటుంబానికి ప్రభుత్వ పరంగా తక్షణ ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## స్వచ్ఛ పెద్దపల్లికి ప్రతి ఒక్కరు సహకరించాలి

**– మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య**



**పెద్దపల్లి ప్రతినిధి జూన్ 5 ప్రజా జ్యోతి;** పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని 2వ వార్డ్ శాంతినగర్ లో నిన్న కురిసిన వర్షానికి సానిటేషన్ పనులను మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య గారు వార్డ్ కౌన్సిలర్ పస్తం లక్ష్మి జంపయ్య గారితో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా కాలనీవాసులు పలు సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకురావడం జరిగింది ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గౌరవ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఢ ఎమ్మెల్యే శ్రీ చింతకుంట విజయ రమణారావు గారి ఆదేశాల మేరకు ప్రతిరోజు ఉదయం అన్ని వార్డులు సందర్శించడం జరుగుతుందని అందులో భాగంగా ఈరోజు 2వ వార్డులో పర్యటించడం జరిగిందని ఎండకాలం దృష్ట్యా కొంత పారిశుధ్య కార్మికులు విధులకు హాజరుకావడం లేదని దానివల్ల సానిటేషన్ పనులు కొంత జాప్యం కావడం జరుగుతుందని త్వరలోనే అధికారులతో చర్చించి పూర్తిస్థాయిలో సానిటేషన్ పనులను యధావిధిగా కొనసాగిస్తామని అలాగే కొన్నిచోట్ల మంచినీటి పైప్ లైన్ లేదని కాలనీ వాసులు మా దృష్టికి తీసుకురావడం జరిగిందని అమృత్.2 సిబ్బందితో చర్చించి నూతన పైప్ లైన్ ఏర్పాటుచేసి ఇంటింటికి నల్ల నీరు అందిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ సుధీర్, సానిటరీ ఇన్స్పెక్టర్ రామ్మోహన్ రెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, జవాన్ అంబల చిన్న,వాటర్ సప్లై సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లి పేరుతో మొక్కనాటండి.. పర్యావరణాన్ని కాపాడండి

**– గంగాడి కృష్ణారెడ్డి**





**ఇల్లందకుంట, జూన్ 5(ప్రజాజ్యోతి):** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, తల్లి జ్ఞాపకార్థం ఒక మొక్కను నాటి సంరక్షించడం ద్వారా అమ్మకు గౌరవం ఇవ్వడంతో పాటు ప్రకృతిని కాపాడిన వారమవుతామని కరీంనగర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చిన "ఏక్ పెడ్ మా కే నామ్" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఇల్లందకుంటలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ పరిసరాల్లో మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్లోబల్ వార్మింగ్, వాతావరణ మార్పులు ప్రపంచానికి పెను సవాళ్లుగా మారాయని, వాటిని ఎదుర్కోవాలంటే పెద్ద ఎత్తున మొక్కల పెంపకం అవసరమని పేర్కొన్నారు. పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని సూచించారు. తల్లి ప్రేమ, త్యాగాలకు గుర్తుగా ఆమె పేరుతో మొక్కనాటే కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం 12 సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2014 నుంచి దేశ అభివృద్ధి, సంక్షేమం, మౌలిక వసతుల కల్పనలో కేంద్ర ప్రభుత్వం కీలక పాత్ర పోషించిందన్నారు. జూన్ 5 నుంచి 21 వరకు 17 రోజులపాటు వివిధ ప్రజా అవగాహన, సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ప్రతి బూత్‌లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని బీజేపీ శ్రేణులు చేపట్టాయని, హుజూరాబాద్ నియోజకవర్గంలోనూ పచ్చదనం పెంపొందించేందుకు పెద్ద ఎత్తున మొక్కల నాటకం నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి, జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, కనుమల గణపతి, శీలం శ్రీనివాస్, ఇంగ్లీ ప్రభాకర్, గుత్తికొండ రాంబాబు, ఉప్పుల రమేష్, చింతల ఐలయ్య, సామ కర్ణాకర్ రెడ్డి, ఎండీ షఫీ, కైలాసకోటి గణేష్, రాచపల్లి ప్రశాంత్, టంగుటూరి రాజ్‌కుమార్, మురహరి గోపాల్, మట్ట పవన్‌రెడ్డి, జిల్లెల్ల శ్రీపాల్‌రెడ్డి, గర్రెపల్లి నిరూపమా రాణి, కోడం భరత్, కోడం నవీన్, కండె స్వామిదాస్, చుక్కల గంగాభవాని, కేశవ స్వరూప, ఆడవాళ్ల శ్రీధర్, ఆవుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**...అదనపు జిల్లా న్యాయమూర్తి కె. స్వప్న రాణి**

**...ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లా కోర్టు ప్రాంగణంలో మొక్కల నాటకం**

**...అడవుల పరిరక్షణతోనే భావితరాలకు స్వచ్ఛమైన పర్యావరణం**

**..జిల్లావ్యాప్తంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు, బైక్ ర్యాలీ నిర్వహణ**



పెద్దపల్లి, ప్రతినిధి జూన్-05 ప్రజా జ్యోతి; పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు మొక్కల పెంపకం, అడవుల సంరక్షణ అత్యంత అవసరమని అదనపు జిల్లా న్యాయమూర్తి కె. స్వప్న రాణి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం పెద్దపల్లి జిల్లా రంగంపల్లి జిల్లా కోర్టు సముదాయంలో అదనపు జిల్లా న్యాయమూర్తి కె. స్వప్న రాణి, జూనియర్ సివిల్ జడ్జి ఎన్. మంజుల ఆధ్వర్యంలో మొక్కల నాటకం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అడవుల ప్రాధాన్యం, పర్యావరణ పరిరక్షణ అవసరంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అదనపు జిల్లా న్యాయమూర్తి కే. స్వప్న రాణి మాట్లాడుతూ, వాతావరణ మార్పులు ప్రపంచవ్యాప్తంగా సవాళ్లుగా మారుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని సూచించారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా అంతే ముఖ్యమని తెలిపారు. అనంతరం భూపాలపల్లి జిల్లా అటవీ అధికారి, పెద్దపల్లి జిల్లా ఇన్‌చార్జ్ అటవీ అధికారి ఎం. నవీన్ రెడ్డి, ఐఎఫ్ఎస్ ఆధ్వర్యంలో ఐడీఓసీ కార్యాలయ ప్రాంగణంలో మొక్కల నాటకం కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి రామగుండం ప్రాంతీయ కార్యాలయ సహాయ శాస్త్రవేత్త ఈ. కనక జ్యోతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఐడిఓసి కార్యాలయం నుంచి ఖిలావనపర్తి గ్రామం వం-కు అటవీ శాఖ సిబ్బందితో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ధర్మారం మండలంలోని ఖిలావనపర్తి రాంపల్లి రిజర్వ్ ఫారెస్ట్ బ్లాక్‌లోని కాంపార్ట్‌మెంట్ నెం. 479/1 వద్ద రెండు హెక్టార్ల అధిక సాంద్రత మిశ్రమ మొక్కల పెంపకం ప్రాంతంలో ప్రత్యేక మొక్కల నాటకం కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమాల్లో భాగంగా జిల్లా కోర్టు సముదాయంలో 30 మొక్కలు, ఐడీఓసీ కార్యాలయ ప్రాంగణంలో 10 మొక్కలు, ఖిలావనపర్తి ప్రాంతంలో 20 మొక్కలు నాటారు. ఈ కార్యక్రమాల్లో అటవీ శాఖ అధికారులు, టి. సతీష్ కుమార్, వినయ్ నాయక్, దేవదాస్, రమేష్, కొమురయ్య,రహమతుల్లా,ఖిలావనపర్తి సర్పంచ్ మోతే కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రెండు రోజుల్లో మిగిలిన ధాన్యం పూర్తిస్థాయిలో తరలింపు

**– చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం: ప్రభుత్వ విప్ విజయరమణరావు**



**పెద్దపల్లి, జూన్ 5 ప్రజా జ్యోతి ;** పెద్దపల్లి నియోజకవర్గంలోని కొనుగోలు కేంద్రాల్లో రైతులు విక్రయించిన వరి ధాన్యాన్ని పూర్తిస్థాయిలో తరలించేందుకు చర్యలు చేపట్టామని, చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు అన్నారు. శుక్రవారం పెద్దపల్లి పట్టణంలోని చీకురాయి రోడ్డులో ఉన్న రైస్‌మిల్లు గోదాములను, అక్కడ నిల్వ చేసిన వరి ధాన్యాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ నియోజకవర్గంలోని కొనుగోలు కేంద్రాల నుంచి ఇప్పటికే 98 శాతం ధాన్యాన్ని తరలించామని తెలిపారు. పెద్దపల్లి, కాల్వ శ్రీరాంపూర్ మండలాల్లో లారీల కొరత, హమాలీల సమస్య కారణంగా కొంత ధాన్యం నిల్వ ఉండిపోయిందని పేర్కొన్నారు. ఈ సమస్య పరిష్కారానికి పెద్దపల్లి, సుల్తానాబాద్ లారీ అసోసియేషన్ ప్రతినిధులతో చర్చించినట్లు తెలిపారు. పోలీసు అధికారులు, పౌరసరఫరాల శాఖ అధికారులు, రైస్‌మిల్లర్ల సహకారంతో మిగిలిన ధాన్యాన్ని వేగంగా తరలించేందుకు చర్యలు చేపట్టినట్లు వివరించారు. హమాలీల కొరత నివారణకు అదనపు కార్మికులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాత్రి వేళల్లో కూడా లోడింగ్, అన్‌లోడింగ్ పనులు నిర్వహించి రెండు నుంచి మూడు రోజుల్లో మిగిలిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో లిఫ్ట్ చేయనున్నట్లు చెప్పారు. పెద్దపల్లి, కాల్వ శ్రీరాంపూర్, ఓదెల, జూలపల్లి మండలాల్లో అక్కడక్కడ మిగిలిన ధాన్యాన్ని రెండు రోజుల్లో తరలిస్తామని వెల్లడించారు. రుతుపవనాల రాక నేపథ్యంలో ధాన్యం తడిసిపోకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అలాగే నియోజకవర్గంలో మక్కల కొనుగోళ్లు కూడా పూర్తిస్థాయిలో నిర్వహించామని, కొనుగోలు చేసిన ధాన్యం, మక్కలను నిర్దేశిత గమ్యస్థానాలకు తరలిస్తున్నామని చెప్పారు. రైతుల ఖాతాల్లో ఇప్పటివరకు రూ. 4 కోట్ల మేర నిధులు జమయ్యాయని, మిగిలిన చెల్లింపులు కూడా త్వరలోనే జమ కానున్నాయని ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, పలువురు సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోడీ పాలన విజయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

**– బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్**



**చొప్పదండి, జూన్ 5 (ప్రజాజ్యోతి):** నరేంద్ర మోడి 12 సంవత్సరాల సుపరిపాలన విజయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ బిజెపి శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. చొప్పదండి పట్టణంలోని వరలక్ష్మి ఫంక్షన్ హాల్ లో బిజెపి పట్టణ, రూరల్ శాఖల సంయుక్త సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గం లో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ద్వారా ఇటీవల కాలంలో ఆర్నకొండ మల్యాల డబుల్ రోడ్డు జగిత్యాల కరీంనగర్ 4 లైన్లజాతీయ రహదారి, అనేక గ్రామాలకు ప్రధానమంత్రి సడక్ యోజన రోడ్లు ,అనేక గ్రామాలలో సిసి రోడ్లు, పల్లె ప్రకృతి వనాలు, స్మశాన వాటికలు, గ్రామపంచాయతీలకు నేరుగా నిధులు వంటి అత్యధిక కార్యక్రమాలు నరేంద్ర మోడీ పరిపాలన ద్వారానే గ్రామ సీమల్లో జరిగాయని అన్నారు. మోడీ ప్రభుత్వం అధికారం చేపట్టి 12 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్, నరేంద్ర మోడీ ప్రభుత్వం ద్వారా ప్రజలకు కలిగిన మేళ్లను కార్యకర్తలు, నాయకులు విస్తృతంగా ప్రజలలోకి తీసుకువెళ్లాలని కోరారు. నెల రోజులపాటు కార్యకర్తలు పార్టీ ఇచ్చినటువంటి కార్యక్రమాలను విజయవంతం చేయాలని ,స్థానిక సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం క్షేత్రస్థాయిలో పూర్తి గా విఫలం చెందిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి ఏ హామీని నెరవేర్చలేదని, ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకున్నదని ఆయన చెప్పారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు మొగిలి మహేష్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ , కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ పెరిక శ్రావణ్ కుమార్, కౌన్సిలర్ జిట్ట కుమార్, జిల్లా కౌన్సిల్ మెంబర్ గొల్ల గట్టయ్య ,గుండేడి శివశంకర్ ,మండల ప్రధాన కార్యదర్శిలు కొమ్ము రమేష్, ఎడ్ల సురేష్, చల్ల అనుష్, ఉపాధ్యక్షులు గన్ను నరసింహారెడ్డి, బద్దెనపల్లి రాజేందర్, సింగసాని కనకయ్య ,కార్యదర్శులు కాగిత సాయి, ఐద మారుతి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు ఏనుగు దామోదర్ రెడ్డి, కళ్లెం మనిష్ రెడ్డిమాజీ ఎంపిటిసి తోట కోటేష్, సింగిరెడ్డి భూమిరెడ్డి, రాపల్లి శ్రీనివాస్, తాటికొండ అనిల్ కుమార్, గుర్రం సమరసింహారెడ్డి ఒరుగుల తిరుపతి, దయ్యాల శేఖర్, గుంట ఐలయ్య, వడ్నాల శశిధర్, బైర మల్లేష్ బైక్, రాజు,తాళ్లపల్లి రవి, అజయ్, నెల్లి అనిల్, మల్యాల మధు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేటకు మండలానికి 6 పూర్వ ప్రాథమిక పాఠశాలలు మంజూరి....

**– మండల విద్యాధికారి గాలి పెల్లి కృష్ణ హరి**

**ఎల్లారెడ్డిపేట జూన్ 5 (ప్రజాజ్యోతి )** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో శుక్రవారం రోజు మండల విద్యాధికారి గాలి పెల్లి కృష్ణ హరి మాట్లాడుతూ వివిధ గ్రామాల ప్రభుత్వ పాఠశాలకు 6 పూర్వ ప్రాథమిక పాఠశాల లు మంజూరు అయ్యాయని తెలిపారు .ఎల్లారెడ్డిపేటలోనికి కిషన్ దాస్ పేట 1 దుమాల పాఠశాలకు 1 వెంకటాపూర్ ప్రాథమిక పాఠశాలకు 1 బొప్పాపూర్ ప్రాథమికపాఠశాలకు 1 ,నారాయణపూర్ ప్రాథమిక పాఠశాలకు 1 బండ లింగంపల్లి ప్రాథమిక పాఠశాలకు 1 మంజూరైనట్టు తెలిపారు ఆయాకు ఏడవ తరగతి విద్యార్హత పాఠశాల ఉపాధ్యాయునికి ఇంటర్మీడియట్ గా అర్హతలు నిర్ధారించగా 6 నుంచి 9 వరకు దరఖాస్తులు మండల వనరుల కేంద్రంలో స్వీకరించబడునని తెలిపారు. ఆయా గ్రామ పంచాయతీ పరిధిలోని అభ్యర్థులను మాత్రమే అప్లికేషన్ స్వీకరిస్తారు ఒక ప్రకటనలు తెలిపారు.



# మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక.



**కొనరావుపేట, జూన్.5(ప్రజాజ్యోతి)** కొనరావు పేట మండలం మరిమడ్ల గ్రామంలో మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సింగం లింగయ్య, ఉపాధ్యక్షులు పుల్కం మల్లేశం, కోశాధికారి చంద్రం,రాజు, లను ఎన్నుకున్నారు. ఏకగ్రీవంగా ఎన్నుకున్న కార్యవర్గాన్ని కోనరావు పేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంఘ ఐక్యతను కాపాడుతూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ. తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ సేవలందిస్తామని తెలిపారు. ఇందులో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మానుక సత్యం, డిసిసి జనరల్ సెక్రెటరీ ఫిరోజ్ పాషా, ఎ ఏం సి డైరెక్టర్ అజీమ్ ఫాష, మాజీ సర్పంచులు లక్కం భాస్కర్ ,సింగం నారాయణ, ప్రభాకర్, నారాయణ ,సురేష్, మున్నూరు కాపు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ పెద్దపల్లికి ప్రతి ఒక్కరు సహకరించాలి

**–.. మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య**



**పెద్దపల్లి ప్రతినిధి జూన్ 5 ప్రజా జ్యోతి;** పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని 2వ వార్డ్ శాంతినగర్ లో నిన్న కురిసిన వర్షానికి సానిటేషన్ పనులను మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య గారు వార్డ్ కౌన్సిలర్ పస్తం లక్ష్మి జంపయ్య గారితో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా కాలనీవాసులు పలు సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకురావడం జరిగింది ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గౌరవ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఛ ఎమ్మెల్యే శ్రీ చింతకుంట విజయ రమణారావు గారి ఆదేశాల మేరకు ప్రతిరోజు ఉదయం అన్ని వార్డులు సందర్శించడం జరుగుతుందని అందులో భాగంగా ఈరోజు 2వ వార్డులో పర్యటించడం జరిగిందని ఎండకాలం దృష్ట్యా కొంత పారిశుధ్య కార్మికులు విధులకు హాజరుకావడం లేదని దానివల్ల సానిటేషన్ పనులు కొంత జాప్యం కావడం జరుగుతుందని త్వరలోనే అధికారులతో చర్చించి పూర్తిస్థాయిలో సానిటేషన్ పనులను యధావిధిగా కొనసాగిస్తామని అలాగే కొన్నిచోట్ల మంచినీటి పైప్ లైన్ లేదని కాలనీవాసులు మా దృష్టికి తీసుకురావడం జరిగిందని అమృత్.2 సిబ్బందితో చర్చించి నూతన పైప్ లైన్ ఏర్పాటుచేసి ఇంటింటికి నల్ల నీరు అందిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ సుధీర్, సానిటరీ ఇన్స్పెక్టర్ రామ్మోహన్ రెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, జవాన్ అంబల చిన్న,వాటర్ సప్లై సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 7న బీఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి సమావేశం

-ముఖ్య అతిథిగా మాజీ మంత్రి హరీష్‌రావు హాజరుకానున్నారు

--పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే దాసరి పిలుపు





**పెద్దపల్లి ప్రతినిధి, జూన్ 05 ప్రజా జ్యోతి;** పెద్దపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం ఈ నెల 7వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు పెద్దపల్లి పట్టణంలోని రంగంపల్లి మెయిన్ రోడ్‌లో ఉన్న తిరుమల గార్డెన్‌లో నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు హాజరవుతున్నారని తెలిపారు. పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ, సంస్థాగత అంశాలపై సమావేశంలో చర్చించనున్నట్లు మాజీ ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ బూత్ స్థాయి ఏజెంట్లు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, అన్ని మండలాలు, పట్టణాల కార్యవర్గ సభ్యులు, ముఖ్య కార్యకర్తలు, అభిమానులు, పార్టీ కుటుంబ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని దాసరి మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు.

## డివైడర్ మధ్యలో మొక్కలు నాటండి

**– జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**– రగుడు ఐడీఓసీ జంక్షన్ లో ఏర్పాటు చేసిన జోట, వస్త్ర పరిశ్రమలో వస్త్ర ఉత్పత్తిలో వివిధ దశలకు సంబంధించిన విగ్రహాల పరిశీలన**



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జూన్ -05 (ప్రజాజ్యోతి)** జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) జంక్షన్ సుందరీకరణ పనుల్లో భాగంగా ఏర్పాటు చేసిన డివైడర్ల మధ్యలో మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) జంక్షన్ లో సిరిసిల్ల మున్సిపల్ ఆధ్వర్యంలో జంక్షన్ సుందరీకరణ, జోట, వస్త్ర పరిశ్రమలో వస్త్ర ఉత్పత్తిలో వివిధ దశలకు సంబంధించిన విగ్రహాలు, గ్రీనరీ, మొక్కల ఏర్పాటు పనులు కొనసాగుతుండగా, శుక్రవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. వస్త్ర పరిశ్రమలో వస్త్ర ఉత్పత్తిలో వివిధ దశలకు చెందిన విగ్రహాలు ఏర్పాటు చేయగా. వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి.. అధికారులను అభినందించారు. జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన డివైడర్ల మధ్యలో మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ సూచించారు. త్వరితగతిన అన్ని సుందరీకరణ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. పరిశీలనలో మున్సిపల్ కమీషనర్ ఖదీర్ పాషా, సిరిసిల్ల తహసీల్దార్ మహేష్, డీఈ వాణి, తదితరులు ఉన్నారు.

## భక్తులు, ప్రజల భద్రతే ముఖ్యం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాలతో రంగంలోకి అధికారుల బృందం

-వేములవాడలో నినందికమాన్, చౌరస్తా వద్ద ఉమ్మడి తనిఖీలు

- పట్టణంలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు: మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

– ట్రాఫిక్ సమస్యల శాశ్వత పరిష్కారానికి మున్సిపల్, పోలీస్, ఆర్ అండ్ బి శాఖల ఉమ్మడి వ్యూహం





**వేములవాడ, జూన్, 5: ప్రజాజ్యోతి** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ పట్టణ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు, ట్రాఫిక్ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు స్పష్టం చేశారు. స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు శుక్రవారం మున్సిపల్ పరిధిలోని అత్యంత వాహనాల రద్దీగా ఉండే నంది కమాన్ చౌరస్తా ప్రాంతాన్ని మున్సిపల్, పోలీస్, ఆర్ అండ్ బి (రహదారులు, భవనాల) శాఖల అధికారులతో కలిసి ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా చౌరస్తా పరిసరాల్లో ప్రమాదాల నివారణకు, వాహనాల సులభతర రాకపోకలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ?క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా నంది కమాన్ చౌరస్తా పరిసర ప్రాంతాల్లో రోడ్లపై ఆక్రమణలను చైర్మన్ పుల్కం రాజు గమనించారు. రహదారుల పక్కన ఏర్పాటు చేసిన పండ్ల దుకాణాలు, తోపుడు బండ్లు, ఇతర వ్యాపార సముదాయాల వల్ల వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అలాగే కాలినడకన వెళ్లే భక్తులు, స్థానిక ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నారని అధికారుల దృష్టికి వచ్చింది. ఈ నేపథ్యంలో రహదారులను ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్న నిర్వాహకులతో మాట్లాడి, భద్రతా కారణాల దృష్ట్యా తక్షణమే ఆక్రమణలను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని, సురక్షిత ప్రయాణానికి సహకరించాలని వ్యాపారులకు సూచించారు. ?ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ.. దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ క్షేత్రానికి ప్రతిరోజూ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి వేలాది మంది భక్తులు, వాహనాలు వస్తుంటాయని వివరించారు. ఇక్కడికి వచ్చే భక్తుల, స్థానిక ప్రజల భద్రతకు తాము అత్యంత ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. పట్టణంలో ట్రాఫిక్ ఇబ్బందులను అధిగమించడానికి, ప్రమాద రహిత జోన్లుగా మార్చడానికి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారి ప్రత్యేక ఆదేశాల మేరకు మున్సిపల్, పోలీస్, ఆర్ అండ్ బి అధికారులు ఉమ్మడిగా ఈ క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టామని పేర్కొన్నారు. ?నంది కమాన్ చౌరస్తా వద్ద భవిష్యత్తులో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా శాస్త్రీయ పద్ధతిలో స్పీడ్ బ్రేకర్లు, వాహనదారులను అప్రమత్తం చేసే సైన్ బోర్డుల ఏర్పాటుతో పాటు ట్రాఫిక్ జాంలు కాకుండా ముందస్తు చర్యలు చేపడతామని చైర్మన్ వెల్లడించారు. పట్టణ సుందరికరణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో స్థానిక వ్యాపారస్థులు కూడా మున్సిపాలిటీకి పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. రోడ్లపైకి తోపుడు బండ్లు, పండ్ల దుకాణాలు నెట్టడం వల్ల రోడ్డు ఇరుకుగా మారి ప్రమాదాలకు ఆస్కారం ఏర్పడుతుందని, కాబట్టి ఎవరూ నిబంధనలను ఉల్లంఘించకుండా కేటాయించిన పరిధిలోనే వ్యాపారాలు చేసుకోవాలన్నారు. మున్సిపల్ సిబ్బంది, ట్రాఫిక్ అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో నిఘా ఉంచి ట్రాఫిక్ క్లియరెన్స్ క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ ఉమ్మడి తనిఖీ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్ కాశ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ లోకేష్, మారుపాక సర్పంచ్ దొబ్బల మల్లేశం, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులతో పాటు పోలీస్ శాఖకు చెందిన ఉన్నతాధికారులు, ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ విభాగం అధికారులు పాల్గొన్నారు. పట్టణ పరిధిలో ప్రమాదాల తీవ్రత ఎక్కువగా ఉన్న బ్లాక్ స్పాట్లను (ప్రమాద ప్రాంతాలను) గుర్తించి, అక్కడ శాశ్వత నివారణ చర్యలు చేపట్టేందుకు మున్సిపల్, పోలీస్, ఆర్ అండ్ బి శాఖల సమన్వయంతో ఒక ఉమ్మడి కార్యాచరణను సిద్ధం చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. వేములవాడను సుందరంగా, సురక్షితమైన ఆధ్యాత్మిక నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా అన్ని శాఖలు కలిసికట్టుగా పనిచేస్తామని ఈ సందర్భంగా అధికారులు స్పష్టం చేశారు.

## గోపాల్ రావు పేట లో డి ఎల్ పి ఓ విచారణ...

### - కలెక్టర్కు ఫిర్యాదు చేసిన ఉపసర్పంచ్



**రామడుగు, జూన్ 5(ప్రజా జ్యోతి)** రామడుగు మండలంలోని గోపాల్ రావు పేటలో గ్రామపంచాయతీకి ఆనుకొని నిర్మించిన నూతన జెండా గద్దె వివాదం రోజు రోజుకు ముదురుతుంది. వివరాల్లోకి వెళితే రామడుగు మండలంలోని గోపాల్ రావు పేట గ్రామపంచాయతీ ఆవరణలో కొద్ది నెలల క్రితం గుర్తుతెలియని వ్యక్తులు పాత జెండా గద్దెను ధ్వంసం చేయగా పాలకవర్గం గ్రామ పంచాయతీని నూతన జెండా గద్దెను నిర్మించారు. దీనిపై మాజీ సర్పంచ్ కర్ర సత్యప్రసన్న జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయగా శుక్రవారం డిఎల్పిఓ హరి కిషన్ విచారణ చేపట్టారు. ఇరువురి వాదనలు అధికారులు స్వీకరించారు. ఇది ఇలా ఉండగా గ్రామ ఉపసర్పంచ్ బుర్ర నరేష్ సర్పంచ్ పల్లె అభివృద్ధి కార్యక్రమాలలో నాతో సమన్వయంగా పనిచేయడం లేదని కలెక్టర్కు ఫిర్యాదు చేశాడు. ఇట్టి విచారణలో అధికారులు సర్పంచ్ ఉప సర్పంచ్ సమన్వయంతో గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని ఆదేశించారు. ఇట్టి విషయంపై గ్రామంలో చర్చ మొదలైంది. పాలకవర్గం బాధ్యతలు చేపట్టి సంవత్సరం గడవకముందే సర్పంచ్ ఉప సర్పంచ్ మధ్య సమన్వయ లోపం ఏంటని బహిరంగంగానే ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి సమన్వయ లోపం వల్ల గ్రామ అభివృద్ధి కుంటుపడే ప్రమాదం ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# పర్యావరణహితంగా జీవించినప్పుడే మానవ మనుగడ సాధ్యమవుతుంది

## – జిల్లా సైన్స్ అధికారి చాడ జైపాల్ రెడ్డి



**కరీంనగర్ బ్యూరో, జూన్ 5(ప్రజాజ్యోతి)** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఈరోజు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ధన్గర్వాడి , మంకమ్మతోటలో గత 35 రోజుల నుండి నిర్వహిస్తున్న టెక్నికల్ టీచర్స్ సర్టిఫికెట్ కోర్స్ విద్యార్థులకు నోటు సే ప్లాస్టిక్ అనే అంశంపై చిత్రలేఖన పోటీలు అలాగే పర్యావరణహితం అనుగుణంగా తయారు చేసిన క్రాఫ్ట్ పోటీలు మరియు పర్యావరణహితమైన ఆహార పండుగ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా సైన్స్ అధికారి చాడ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణహితంగా మనిషి జీవించినప్పుడే మానవమనగడ సాధ్యమవుతుందని లేదంటే చాలా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు ఈరోజు ఎవరి చేతిలో చూసినా ప్రతి చిన్న పని కూడా ప్లాస్టిక్ బ్యాగులు, ప్లాస్టిక్ వస్తువులు వాడడం సర్వసాధారణమైపోయిందని పర్యావరణానికి చాలా నష్టం చేసే అని వారు తెలిపారు మనిషి పర్యావరణహితంగా జీవించడం అలవాటు చేసుకోవాలని అప్పుడే రేపటి భావితరాలకు జీవించడానికి గాలి నీరును అందించగలుగుతామని తెలిపారు.. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కోర్స్ డైరెక్టర్ ప్రధానోపాధ్యాయురాలు శ గొట్టే ప్రమోద మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడితే అది మనలను కాపాడుతుందని కాబట్టి ఏ పని చేసినా పర్యావరణ స్పృహతో చేయాలని సూచించారు.. ఈ కార్యక్రమానికి అతిథులుగా విచ్చేసిన జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారులు కర్ర అశోక్ రెడ్డి ,మిల్కూరి శ్రీనివాస్ లు మాట్లాడుతూ టీచర్ శిక్షణ పొందుతున్న వారు పర్యావరణం స్పృహ కలిగి ఉండాలని రేపటి తరానికి తయారు చేసే గురుతర బాధ్యత ఉపాధ్యాయుల పైన ఉందని కాబట్టి మనిషి పర్యావరణ పరిరక్షణ ప్రథమ కర్తవ్యంగా భావించి పర్యావరణాన్ని కాలుష్యం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యతను ఉపాధ్యాయులు స్వీకరించాలని కోరారు. ఈ మేళాలో 300 పైగా ఆహార పదార్థాలను తయారు చేయడం జరిగింది. అలాగే గిరిజన సాంప్రదాయ ఆహారమైన ఇప్పపువ్వుతో కూడిన లడ్డూలు, చద్దన్నం, నల్ల నువ్వుల లడ్డూలు, సర్వపిండి, వడలు, బబ్బరగుడాలు, మక్క గుడాలు, సున్నిపిండి లడ్డులు, రాగిసంకటి జొన్న గట్కా అది ధర తదితర వివిధ రకాలైన ఆహార పదార్థాలను తయారు చేసి పర్యావరణహితంగా మోదుగఆకులు, టేకు ఆకులు తదితర వాటితో వడ్డన చేయడం అందర్నీ ఆకట్టుకుంది.. క్రాఫ్ట్ మేళాలో కాయితాలతో బుద్ధ విగ్రహాలు భిన్నమైన కళాకృతులు ఆకులతో వెల్లిన విభిన్న గృహ అవసర వస్తువులు తయారు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీమతి ప్రమీల, చెరుకు ప్రద్యుమ్న గాజుల రవీందర్, కెఎస్. అనంతాచార్య, సుజాత, కృష్ణవేణి, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత: మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

## – వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు



**వేములవాడ, జూన్, 5: ప్రజాజ్యోతి** వేములవాడ పట్టణ పరిధిలో పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో వైస్ చైర్మన్, కమిషనర్, కౌన్సిలర్లు, అధికారులతో కలిసి ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ.. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, హరిత వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. పర్యావరణ సమతుల్యతను కాపాడడంలో చెట్ల పాత్ర ఎంతో కీలకమని, మొక్కల పెంపకం ద్వారా కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు జీవ వైవిధ్యాన్ని పరిరక్షించవచ్చని పేర్కొన్నారు. ?రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా వేములవాడ పట్టణంలో 50 వేల మొక్కలను నాటేందుకు మున్సిపల్ యంత్రాంగం సిద్ధమైందని చైర్మన్ తెలిపారు. ఈ హరిత లక్ష్యాన్ని విజయవంతం చేయడంలో పట్టణ ప్రజలంతా చురుగ్గా భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, మున్సిపల్ కమిషనర్ లోకేష్, మేనేజర్ సంపత్ రెడ్డి, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# వేములవాడలోవనమహోత్సవానికి పక్కాప్రణాళికలు

## వేములవాడమున్సిపాలిటీలో 50 వేల మొక్కలు నాటడమే లక్ష్యం

## స్వజాలదారబావివద్దమున్సిపల్ నర్సరీ స్థల పరిశీలన

## వర్షాకాలం లోగా నర్సరీలో మొక్కలు సిద్ధం చేయాలి: చైర్మన్ పుల్కం రాజు



**వేములవాడ, జూన్, 5: ప్రజాజ్యోతి** వేములవాడ పట్టణ పరిధిలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు రానున్న వర్షాకాల సీజన్‌ను పురస్కరించుకుని నూతనంగా మున్సిపల్ నర్సరీని ఏర్పాటు చేసేందుకు యంత్రాంగం కసరత్తు ప్రారంభించింది. స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సూచనల మేరకు పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా 'వన మహోత్సవం' విజయవంతం చేసేందుకు పాలకవర్గం ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఇందులో భాగంగా మున్సిపల్ పరిధిలోని ఎల్లమ్మ ఆలయం సమీపంలో గల స్వజాల దార బావి వద్ద నర్సరీ ఏర్పాటుకు మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో స్థల పరిశీలన జరిపారు. అక్కడ లభ్యమయ్యే స్థలం, నీటి వసతి, మొక్కల పెంపకానికి ఉన్న అనుకూలతలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ?ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ, వన మహోత్సవంలో భాగంగా మున్సిపల్ పరిధిలో దాదాపు 50 వేల మొక్కలు నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. వర్షాకాలం నేపథ్యంలో ప్రధాన రహదారులు, ఖాళీ స్థలాలు, ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలలో నాటడానికి వీలుగా పెద్ద ఎత్తున మొక్కలను నర్సరీలో సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. అధికారులు ఒక పక్కా ప్రణాళికతో ఏ ఏ వార్డులలో ఎన్ని మొక్కలు నాటాలి, వాటి సంరక్షణ బాధ్యతలు ఎవరు చూసుకోవాలనే దానిపై స్పష్టమైన కార్యాచరణ రూపొందించుకోవాలన్నారు. ప్రజల భాగస్వామ్యంతో వేములవాడను పచ్చని వనంగా తీర్చిదిద్దుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్లు తోట రాజు, కొండ రాజ శేఖర్, మున్సిపల్ కమిషనర్ లోకేష్, మేనేజర్ సంపత్ రెడ్డి, ఏఈ అనన్య, సానిటేషన్ ఇన్స్పెక్టర్ సుకుమార్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# యాదవ సంఘం రాష్ట్ర మండల నాయకులకు సన్మానం



**గంభీరావుపేట జూన్ 5 (ప్రజా జ్యోతి)** గంభీరావుపేట మండలం ముస్తఫా నగర్ గ్రామానికి చెందిన కొక్కు దేవేందర్ యాదవ్ ( రాష్ట్ర యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు ) గంభీరావుపేట యాదవ సంఘం మండల అధ్యక్షులు దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్ గంభీరావుపేట మండల యాదవ సంఘం అధ్యక్షులను ముస్తఫానగర్ యాదవ సంఘం ముస్తఫానగర్ అధ్యక్షులు కంటే వెంకటి మరియు సంఘం సభ్యుల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ, యాదవ జాతి సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేస్తామని అన్నారు. గ్రామాలలో యాదవులు ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని యాదవ సంఘం సభ్యులకు సూచించారు. ఇట్టి కార్యక్రమంలో స్వామి సుద్దాల రాజయ్య, సత్తయ్య , దోమకొండ మల్లేష్, హనుమయ్య, రాజలింగం, దోమకొండ శేఖర్, కొక్కు రాజయ్య, మధు, దేవేందర్, మారబోయిన కృష్ణమూర్తి, బాబు శ్రీనివాస్ తిరుపతి దేవయ్య, వెంకటి, లింగం, దేవయ్యలు తదితరులు పాల్గొన్నారు.

# రాచర్ల గొల్లపల్లిలో బడిబాట

**ఎల్లారెడ్డిపేట జూన్ 5(ప్రజాజ్యోతి)** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపెల్లి గ్రామం లో శుక్రవారం రోజున గొల్లపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గము మరియు ఉపాధ్యాయ బృందంతో గ్రామములోని వాడవాడల మండల విద్యాధికారి ఆధ్వర్యంలో బడిబాటను నిర్వహించి ప్రతి ఇంటింటా ప్రచారం చేసి ప్రభుత్వ పథకాలను ప్రభుత్వ అందిస్తున్నారు సౌకర్యాలను నాణ్యమైన విద్య గురించి వివరించి పాఠశాలల చేరాల్సిందిగా విజ్ఞప్తి చేశారు .ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ మరియు పాలకవర్గ సభ్యులు ఎంఈఓ గాలి పెల్లి కృష్ణ హరే అంగన్వాడి కార్యకర్తలు, ఉపాధ్యాయులు మురళీధర్, దేవేంద్ర ,కల్పన ,కొండ ఆంజనేయులు గౌడ్ , పొటీ దేవయ్య, రామకృష్ణ ,పర్ష గౌడ్ , రామచంద్రన్ లు వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు



## రైతులను సంపన్నులను చేసే సన్నవడ్లు: వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ రాకేష్



**వేములవాడ,జూన్,5:ప్రజాజ్యోతి** సన్నవడ్ల సాగుతో రైతులు సంపన్నులవుతారని వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ లు అన్నారు. స్టడీ టూర్ లో భాగంగా కర్ణాటక రాష్ట్రం గదక్ నియోజకవర్గంలో ఉన్న మార్కెట్ యార్డును విస్తీర్ణన 156 ఎకరాల విస్తీర్ణ గల మార్కెట్ యార్డును శుక్రవారం మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, పాలకవర్గ సభ్యులు, రైతులు సందర్శించారు. సందర్శనలో భాగంగా మార్కెట్ యార్డ్ ను పరిశీలించి, అక్కడి రైతులతో, అధికారులతో మాట్లాడి సన్న వడ్లు సాగు, మార్కెటింగ్ విధానం, సన్న వడ్లతో రైతులకు వచ్చే లాభాలు వంటి వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, ప్రజా పాలనతో రైతును రాజును చేయడమే లక్ష్యంగా ముం దుకు వెళ్తున్నామని, ముఖ్యంగా రైతులను సంపన్నులను చేయడంలో భాగంగా మార్కెట్ లో అధిక డిమాండ్ ఉన్న సన్నవడ్ల సాగుకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు, సన్నాలు పండించిన రైతులకు బోనస్ సైతం చెల్లిస్తున్నట్లు తెలిపారు. అట్లాగే రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఆది శ్రీనివాస్ నాయకత్వంలో నియోజకవర్గం అభివృద్ధి, సంక్షేమంలో దూసుకువెళ్తుందని, వారి ఆదేశాల మేరకు వచ్చిన కర్ణాటక స్టడీ టూర్ లో భాగంగా ఇక్కడి పంటలు, కొనుగోలు వివరాలను క్షేత్రస్థాయిలో తెలుసుకొని రాబోయే రోజుల్లో వేములవాడ నియోజకవర్గంలో అమలు చేసేందుకు ప్రయత్నిస్తామని, తాము పరిశీలించిన అం శాలను తమ ప్రాంతంలోని రైతులకు క్షుణ్ణంగా వివరించి వేముల వాడ నియోజకవర్గ వ్యాప్తంగా అధిక విస్తీర్ణంలో సన్నవడ్ల సాగు చేసేలా కృషి చేస్తామని అన్నారు. ఈ సందర్శనలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కత్తి కనకయ్య, పాలకుర్తి పర్శరాములు, ఖమ్మం గణేష్, మానుపాటి పర్శరాములు, చెరుకు శంకర్, రైతులు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పురపాలక సంఘం ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులసన్మానము



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జూన్ 5 (ప్రజా జ్యోతి)** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మున్సిపల్ ఆధ్వర్యంలో సినారే కళామందిరంలో పారిశుద్ధ కార్మికులు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా మాట్లాడుతూ, పట్టణ పరిశుభ్రత మరియు పర్యావరణ పరిరక్షణలో పారిశుధ్య కార్మికుల సేవలు ఎంతో కీలకమని తెలిపారు. ప్రజలకు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడంలో వారి కృషి అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ బాధ్యతను స్వీకరించి ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. అనంతరం పారిశుధ్య కార్మికులను శాలువాలతో సన్మానించి వారి సేవలను కొనియ ాడారు. ఈ కార్యక్రమంలో జిందం కళా చక్రపాణి, కౌన్సిల్ సభ్యులు, కో–ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది మరియు పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలు

### – కేక్ కటింగ్‌లు, సేవా కార్యక్రమాలతో సందడి చేసిన కాంగ్రెస్ శ్రేణులు

**కరీంనగర్ కలెక్టరేట్,జూన్ 5( ప్రజాజ్యోతి )** చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు డా. మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలను శుక్రవారం కరీంనగర్ నగరంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. నగరంలోని పలు ప్రాంతాల్లో కేక్ కటింగ్‌లు, సేవా కార్యక్రమాలు చేపట్టి ఆయనపై తమ అభిమానాన్ని చాటుకున్నారు. జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో కోర్ట్ చౌరస్తా వద్ద నిర్వహించిన కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ పాల్గొని పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఇందిరా చౌక్ వద్ద జరిగిన కార్యక్రమంలో జిల్లా ఆర్‌టీఏ మెంబర్ పడాల రాహుల్, వైద్యుల అంజన్ కుమార్ పాల్గొని భారీ కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. ఎస్ఆర్ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ పాల్గొని కాంగ్రెస్ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి డా. మేడిపల్లి సత్యంకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

**ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు, బ్రెడ్ల పంపిణీ**

ఎన్ఎస్‌యూఐ జిల్లా ఉపాధ్యక్షులు ఇమ్రాన్ ఆధ్వర్యంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేసి సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

**డీసీసీ కార్యాలయానికి అభిమానుల వెల్లువ**

అనంతరం డా. మేడిపల్లి సత్యం డీసీసీ కార్యాలయానికి చేరుకోగా, పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. శాలువాలతో ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పలువురు అభిమానులు పెన్నులు, నోటుబుక్కులు పంపిణీ చేస్తూ ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

**ప్రజా సేవకు అంకితమైన నాయకుడు: కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



ఈ సందర్భంగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, డా. మేడిపల్లి సత్యం ప్రజా సేవకు అంకితభావంతో పనిచేసే నాయకుడని కొనియాడారు. ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ ప్రజాభిమానాన్ని సంపాదించుకున్నారని అన్నారు. **కాంగ్రెస్ బలోపేతానికి విశేష కృషి : వైద్యుల అంజన్ కుమార్**

కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా డా. మేడిపల్లి సత్యం పార్టీ బలోపేతానికి విశేషంగా కృషి చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థి నాయకుడిగా ఆయన పోషించిన పాత్ర చిరస్మరణీయమని పేర్కొన్నారు.

ప్రజా సేవలో నిండు నూరేళ్లు కొనసాగాలి:

పడాల రాహుల్ ఆర్‌టీఏ మెంబర్ పడాల రాహుల్ మాట్లాడుతూ, డా. మేడిపల్లి సత్యం ప్రజల ఆశీస్సులతో ఆరోగ్యంగా ఉంటూ మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, మల్లికార్జున రాజేందర్, ఎండి తాజ్, కర్ర రాజశేఖర్, బానోతు శ్రావణ్ నాయక్, మడుపు మోహన్, వెన్న రాజమల్లయ్య, సరిల్ల ప్రసాద్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, ఆరెపల్లి రాజేందర్, వెన్నం రజిత రెడ్డి, దండి రవీందర్, కర్రె పావని, షబానా, హసీనా, పడాల అజయ్ గౌడ్, ములకల కవిత, వంగల విద్యాసాగర్, బషీరుద్దీన్, జీడి రమేష్, మిరాజ్, కుంభాల రాజ్‌కుమార్, గోపాల్ రెడ్డి, ఉప్పరి విశాల్, జీఎస్ ఆనంద్, ఫహాద్, అస్తపురం తిరుమల, ఎజ్రా, మాసూమ్ ఖాన్, మొసర్ల రామ్, జ్యోతి రెడ్డి, జీలకర్ర రమేష్, సోహెల్, గడప శ్రీనివాస్, కుర్ర పోచయ్య, పెంట శేఖర్, ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రజిత అధ్యక్షతన వైద్యాధికారుల తో సమీక్ష సమావేశం

**రాజన్నసిరిసిల్ల ప్రతినిధి జున్ 5 (ప్రజాజ్యోతి )** వర్షాకాల ముందు జాగ్రత్తల చర్యలు భాగంగా ఇంటింటి సర్వే ద్వారా గ్రామపంచాయతీ సిబ్బంది సమన్వయంతో వారంలో ప్రతి మంగళవారము, శుక్ర వారాలలో డ్రైడే పాటిస్తూ, దోమ యొక్క లార్వాలను తొలగించాలని, ఇంటి పరిసరాల పరిశుభ్రత గురించి, నీటిని నిల్వలు లేకుండా తొలగించాలని, దోమలు ఇంట్లోకి రాకుండా జాలీలు మెష్ డోర్లు ఏర్పాటు చేసుకోవాల్సిందిగా అవగాహన కల్పించాలని, గ్రామ పరిసరాలలో గల డ్రైనేజీల యందు అబేట్ ఆంటీ లార్వా మందులను గ్రామపంచాయతీ సిబ్బందిచే స్ప్రే చేయించాలని, దోమలు కుట్టకుండా మస్కిటో ఆయిల్( ఆల్ అవుట్, గుడ్ నైట్) వంటి ఇంట్లో వాడాలని, దోమలు కుట్టకుండా శరీరం కవర్ అయ్యేటట్లు ధరించి, ఇంట్లో వాడే కూలర్లను నీరును రెండు రోజులకు ఒకసారి మార్చాలని, ఆశాలు, ఏఎన్ఎంలు ఇంటింటి సర్వే ద్వారా గుర్తించిన జ్వరం వ్యాధిగ్రస్తులకు వెంటనే దగ్గర్లోని ఆరోగ్య ఉప కేంద్రంలో , ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రక్త పూత పరీక్షలు నిర్వహించి చికిత్స అందించాలని, రాజన్న సిరిసిల్ల జిల్లాలో డెంగ్యూ మలేరియా జ్వరాలు నమోదు కాకుండా ముందస్తు చర్యలు గైకొనాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారులకు సూచించినారు. మాత శిశు ఆరోగ్య సంరక్షణ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీల నమోదు, చెకప్ లు,



సాధారణ ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగునట్లు ప్రోత్సహించాలని ఈ సందర్భంగా తెలియజేస్తూ, జాతీయ ఆరోగ్య కేంద్ర పథకాలు లక్ష్యాలు సాధించి జిల్లాను ముందు భాగంలో ఉంచాలని సమీక్ష సమావేశంలో సూచించినారు. ఈ కార్యక్రమంలో మాతా శిశు సంరక్షణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ నాగేంద్రబాబు, వ్యాధి నిరోధక టీకాల ప్రోగ్రాం అధికారి డాక్టర్ సంపత్ కుమార్, డీడియం కార్తీక్ మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు పాల్గొన్నారు.

# పర్యావరణం పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు

## – మొక్కలు నాటిన సర్పంచులు





**ధర్మారం,జూన్5(ప్రజాజ్యోతి న్యూస్):**ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని ధర్మారం మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు మొక్కలు నాటి ఉపాధి హామీ కూలీలకు ప్రజలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పత్తిపాక, ఖమ్మర్ ఖాన్ పేట, ఖిలావనపర్తి,రామయ్యపల్లి గ్రామాల సర్పంచ్ లు మందాల శ్రావణి హరీష్,ఇరుగురాళ్ల మహేష్, మోతే కనకయ్య, మూల మంగ మల్లేశంలు మొక్కలు నాటి, ప్రతి ఒక్కరూ మొక్క నాటి బాధ్యత తీసుకోవాలని కోరారు. పర్యావరణాన్ని కాపాడడానికి ప్రతి ఒక్కరు కనీసం ఒక మొక్క నాటాలని వారు తెలిపారు. రామయ్యపల్లి లో సర్పంచ్ మంగ ఉపాధి హామీ కూలీలతో మోదుగ ఆకులతో విస్తార్లు తయారీపై అవగాహన కల్పించారు. ఖమ్మర్ ఖాన్ పేట సర్పంచ్ ఇరుగురాళ్ల మహేష్ తన తల్లి కనకమ్మ పేరుతో పాఠశాల ఆవరణలో మొక్క నాటి రక్షణ కవచం ఏర్పాటు చేశారు. ఖిలావనపర్తి గ్రామంలో సర్పంచ్ కనకయ్య ఉపాధి హామీ కూలీలతో కలిసి మొక్కలు నాటి,మోదుగు విస్తారాకులు పంపిణీ చేసి ప్లాస్టిక్ ప్లేట్స్,గ్లాసులు,కవర్ల వాడకం వల్ల జరిగే అనార్థాలను వివరించి,తడిచెత్త, పొడిచెత్త, శానిటరీ చెత్త, ప్రత్యేక చెత్త వేరు చేయాలని సూచించారు. అనంతరం మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల గ్రామపంచాయతీల కార్యదర్శులు,వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకమే మార్గం:

## – డీఎఫ్ఓ నవీన్ రెడ్డి



**ధర్మారం,జూన్5(ప్రజాజ్యోతి న్యూస్):**ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ధర్మారం మండలంలోని ఖిలావనపర్తి గ్రామ శివారులో గురువారం అటవీశాఖ ఆధ్వర్యంలో మొక్కల నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రకాల మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నవీన్ రెడ్డి మాట్లాడుతూ, పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. మొక్కలను నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించి పెంచడం కూడా ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. వాతావరణ మార్పులు, పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించేందుకు విస్తృత స్థాయిలో మొక్కల పెంపకాన్ని ప్రోత్సహించాలని సూచించారు. గ్రామ సర్పంచ్ మోతె కనకయ్య మాట్లాడుతూ, గ్రామంలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు గ్రామపంచాయతీ తరఫున ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. గ్రామ ప్రజలు మొక్కల సంరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సతీష్ కుమార్, సెక్షన్ ఆఫీసర్ సతీష్ కుమార్, బీట్ ఆఫీసర్ రామ్మూర్తి, వార్డు సభ్యుడు సాగంటి కుమార్, అటవీశాఖ సిబ్బంది, గ్రామ ప్రతినిధులు పాల్గొన్నారు.

# విలాసాగర్ గ్రామంలో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన



**బోయినిపల్లి, జూన్ 5 ప్రజా జ్యోతి)** బోయినిపల్లి మండలం విలాసాగర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా నేడు గ్రామ పంచాయితీ సర్పంచ్ ఏనుగుల కనకయ్య ఆధ్వర్యంలో గ్రామంలోని వివిధ దుకాణాలను సందర్శించి ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించాలని వ్యాపారులకు అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి కలిగే నష్టాలను వివరించి, ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల స్థానంలో పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను వినియోగించాలని సూచించారు, గ్రామాన్ని పరిశుభ్రంగా, ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు, ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పోలె శేఖర్, దమ్మ వెంకటరమణ, పైండ్ల అనిల్, జోగు శంకర్, కాంగ్రెస్ నాయకులు ఏనుగుల ప్రశాంత్ కుమార్, ఏనుగుల అనిల్ కుమార్, కల్లేపల్లి సతీష్, బొప్పెన అనిల్ కుమార్, గ్రామ కార్యదర్శి జనగం శేఖర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# టీఆర్ఎస్ జండా ఆవిష్కరణ....



**ఎల్లారెడ్డిపేట జూన్ 5(ప్రజాజ్యోతి )**ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలో శుక్రవారం రోజున తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన జెండా పండుగ సందర్భంగా ఈరోజు ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో తెలంగాణ రక్షణ సేన సీనియర్ నాయకులు వరద సతీష్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు . రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి మహమ్మద్ మాజీదు, హాజరై మాట్లాడుతూ తెలంగాణ రక్షణ సేన పార్టీ ఆవిర్భవించి 45 రోజులు సందర్భంగా పెద్ద ఎత్తున ఆదరణ లభిస్తుందని చాలామంది పార్టీలో చేరికవుతున్నారని ఎల్లారెడ్డిపేటలో 14 మండలాల్లో జెండా పండుగ కార్యక్రమాన్ని చేపట్టామని ఈ కార్యక్రమానికి వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ సంకేపల్లి సుమలత సుధాకర్ శర్మ ,మద్రా శ్రీనివాస్ రెడ్డి, కదిర భాస్కర్ గౌడ్ ,బాయికాడ ఆంజనేయులు ,షాదుల్లా ,సయ్యద్ జావిద్ ,అల్లశంకర్, పొందుర్తి ఉమేష్ ,లింగం లింబాద్రి, వరుస అశోక్, లాల్ మమ్మద్ ,నూనె మల్లేశంయాదవ్ , నరసయ్య ,పల్లె బాలయ్య ,ఎట్ల రమేష్ ,మార్వాడి దేవరాజు ,భూపతి ,రాజిరెడ్డి ,మోహన్ ,చెరుకుపల్లి శైలజ ,దేవేంద్ర ,చెరుకుపల్లి రాకేష్ తదితరులు హాజరయ్యారు.

# కేజీబీవీలో ఎంపీహెచ్‌డబ్ల్యూ కోర్సు ప్రారంభం



**ధర్మారం, జూన్ 5 (ప్రజాజ్యోతి న్యూస్):** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో 2026-27 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ మల్టీపర్పస్ హెల్త్ వర్కర్స్ (ఎంపీహెచ్‌డబ్ల్యూ) కోర్సును కొత్తగా ప్రవేశపెట్టినట్లు స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ శోభ తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరంలో పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థినులు అర్హులని పేర్కొన్నారు. ఆరోగ్య రంగంలో ఉద్యోగ అవకాశాలకు దోహదపడే ఈ కోర్సులో 40 సీట్లు అందుబాటులో ఉన్నాయని, ఆసక్తి గల విద్యార్థినులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

# చొప్పదండి ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా శ్రీ భీమేశ్వర స్వామి దర్శనం



**వేములవాడ, జూన్, 5, ప్రజాజ్యోతి** వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి వారిని చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే, కరీంనగర్ డీసీసీ అధ్యక్షులు (ఐఎన్‌సీ) మేడిపల్లి సత్యం తన జన్మదిన సందర్భంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న శ్రీ మేడిపల్లి సత్యం ఆలయ అర్చకులు, వేద పండితులు స్వస్తితో స్వాగతంతో ఆహ్వానం పలికారు. అనంతరం స్వామివారి మండపంలో ఆలయ అర్చకులు, వేద పండితులు వేదాశీర్వచనం అందజేసి, తీర్థ ప్రసాదాలు అందించారు ఈ సందర్భంగా ఆలయ ప్రోటోకాల్ పర్యవేక్షకులు గౌరీభట్ల శ్రీనివాస్ శర్మ స్వామివారి శేషవస్త్రం, లడ్డు ప్రసాదాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు జన్మదిన వేడుకల సందర్భంగా స్వామివారి ఆశీస్సులు పొందిన శ్రీ మేడిపల్లి సత్యం రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ప్రార్థించారు.

## శిథిలావస్థ నివాస గృహాలపై కార్పొరేషన్ నజర్

**– ప్రజల భద్రత దృష్ట్యా తొలగింపు**



**కరీంనగర్ కార్పొరేషన్, 5(ప్రజా జ్యోతి ):–** నగర ప్రజల భద్రత దృష్ట్యా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ ఆదేశాల మేరకు శిథిలావస్థ నివాస గృహాల తొలగింపు పై కరీంనగర్ నగరపాలక సంస్థ దృష్టి సారించింది. శుక్రవారం రోజు నగరంలోని 54 వ డివిజన్ పరిదిలోని అశోక్ నగర్ లో టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు సిబ్బంది శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారిన నివాస గృహాన్ని కూల్చివేయడం జరిగింది. కూల్చి వేసిన భవనం స్థానిక నివాసితులతో పాటు రహదారి పై ప్రయాణించే ప్రయాణికులకు ప్రమాదకరంగా మారడంతో కూల్చివేయడం జరిగిందని నగరంలో ప్రమాదకర స్థితిలో ఉన్న నిర్మాణాలను గుర్తించి తొలగించే చర్యల్లో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు టౌన్ ప్లానింగ్ అధికారులు తెలిపారు. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణ కోసం ఇటువంటి చర్యలు కొనసాగుతాయన్నారు. భవనాల యజమానులు తమ నిర్మాణాలను క్రమం తప్పకుండా తనిఖీ చేస్కోవాలని... శిథిలావస్థలో ఉన్న నివాస గృహాల్లో ఉండకూడదని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన పత్తిపాక పాఠశాల విద్యార్థి



**ధర్మారం, జూన్ 5 (ప్రజాజ్యోతి న్యూస్):** ధర్మారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పత్తిపాకకు చెందిన 8వ తరగతి విద్యార్థి బైరి అనిల్ కుమార్ జాతీయ ఆదాయ–ప్రతిభా ఆధారిత ఉపకార వేతన పథకం (ఎన్ఎంఎంఎస్) పరీక్షలో ఉత్తీర్ణత సాధించి స్కాలర్‌షిప్‌కు ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణమని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. పేద మరియు ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉన్నత విద్యను ప్రోత్సహించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం నిర్వహించే ఎన్ఎంఎంఎస్ పరీక్షలో అనిల్ కుమార్ ప్రతిభ కనబరిచి ఈ ఘనత సాధించాడు. ఈ స్కాలర్‌షిప్ ద్వారా అతనికి సంవత్సరానికి రూ. 12,000 చొప్పున నాలుగు సంవత్సరాల పాటు మొత్తం రూ. 48,000 ఆర్థిక సహాయం అందనుంది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, విద్యార్థి కృషి, పట్టుదల, నిరంతర సాధనతో పాటు ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం వల్లే ఈ విజయం సాధ్యమైందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూడా ప్రతిభతో ఉన్నత విజయాలు సాధించగలరని అనిల్ కుమార్ నిరూపించాడని అన్నారు. విద్యార్థి సాధించిన విజయానికి పాఠశాల ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేస్తూ అతనిని ఘనంగా అభినందించింది. భవిష్యత్తులో మరిన్ని విద్యా విజయాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత: కరీంనగర్ డిప్యూటీ సునీల్ రావు

**వాసవి క్లబ్ ఎం ఆర్ . కరీంనగర్ ఆధ్వర్యంలో మొక్కలు నాటడం, జ్యూట్ బ్యాగుల పంపిణీ**





**కరీంనగర్ కార్పొరేషన్ , జూన్ 05(ప్రజా జ్యోతి ):–**భావితరాలకు మనం ఇచ్చే నిజమైన సంపద స్వచ్ఛమైన పర్యావరణమేనని, దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కపౌరునిపై ఉందని వాసవి క్లబ్ ఎం ఆర్ కరీంనగర్ ప్రతినిధులు పిలుపునిచ్చారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ క్యాలెండర్ ఈవెంట్‌లో భాగంగా శుక్రవారం ఉదయం కరీంనగర్ భగత్ నగర్ జెడ్పి క్వార్టర్స్ లోని పార్క్‌లో పర్యావరణ పరిరక్షణ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కరీంనగర్ డిప్యూటీ మేయర్ సునీల్ రావు మొక్కలు నాటారు. అనంతరం ప్రజలకు ప్లాస్టిక్ రహిత సమాజంపై అవగాహన కల్పిస్తూ జ్యూట్ బ్యాగులను పంపిణీ చేశారు.

**ప్లాస్టిక్‌ను నిషేధించాలి: క్లబ్ అధ్యక్షుడు చిట్టుమల్ల సత్యనారాయణ**

ఈ సందర్భంగా వాసవి క్లబ్. కరీంనగర్ అధ్యక్షుడు చిట్టుమల్ల సత్యనారాయణ మాట్లాడుతూ... పర్యావరణ సమతుల్యత కోసం ప్రజలంతా బాధ్యతగా ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని కోరారు. దైనందిన జీవితంలో సాధ్యమైనంత వరకు ప్రజా రవాణా వ్యవస్థను వినియోగించాలని, విద్యుత్తును పొదుపుగా వాడుకోవాలని సూచించారు. అలాగే ఇళ్లలో వెలువడే వ్యర్థాలను తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలని, ఇలాంటి చిన్న చిన్న మార్పుల ద్వారానే మనం భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించగలమని ఆయన పేర్కొన్నారు. ఈ పర్యావరణ అవగాహన కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు క్లబ్ సభ్యులకు, స్థానిక ప్రజలకు కమిటీ కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో బొడ్ల సంతోష్ (క్యాబినెట్ అడిషనల్ ట్రెజరర్)చిట్టిమల్ల సత్యనారాయణ (క్లబ్ అధ్యక్షుడు) పైడ రవి (కోశాధికారి)కొండూరి ప్రసాద్ (గౌరవ క్లబ్ సభ్యుడు)? ఇతర క్లబ్ సభ్యులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## వేములవాడలో పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే నిర్వహణ

**– ఉమ్మడి జిల్లా గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్**



**వేములవాడ,జూన్,5:ప్రజాజ్యోతి** ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా చేస్తున్న సర్వేలో భాగంగా వేములవాడలో గణాంక శాఖ ఆధ్వర్యంలో పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వేను గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ సర్వే నిర్వహించారు వేములవాడ మున్సిపల్ కమిషనర్ లోకేష్ తన కార్యాలయంలో కలిసి సర్వే కరపత్రాలను అందించి సర్వే ప్రాముఖ్యతను వివరించారు. జాతీయ గణాంక శాఖ 2026వ సంవత్సరానికి గాను ప్రజల ఉపాధి స్థితిగతులపై పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే వేములవాడలో సర్వే చేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా పట్టణాలను,గ్రామాలను ఎంపిక చేసుకుని ప్రజల ఉపాధి స్థితిగతులపై సర్వేలో మొదట సాధారణ వివరాలతో సర్వే చేసిన,అనంతరం మొబైల్ ట్యాబ్ ద్వారా గ్రామంలోని కొన్ని కుటుంబాలను ఎంపిక చేసి మూడు నెలల పాటు నెలకు ఒకసారి పూర్తి సర్వే చేసి ప్రత్యేక ట్యాబ్లో వివరాలు నమోదు చేస్తామని తెలిపారు. తొలి విడతలో కుటుంబ యజమాని పేరు,సభ్యులు వారి విద్యా అర్హతల గురించి,చదువు మానేసిన,ఉన్నత చదువులు,వృత్తివిద్య కోర్సులు,ఉద్యోగం,స్వయం ఉపాధి,వివరాలు రోజువారి కూలీ అయితే వారంలో ఏ పని చేశారో,ఎన్ని గంటలు పని చేశారో,ఎంత వేతనం పొందారో వివరాలతో పాటు మహిళలు స్వయం ఉపాధి పొందే వాళ్ళు అయితే వారి ఆదాయ వివరాలు , మరియు ఆన్లైన్ ఆర్డర్స్ ,ప్లాట్ఫారం వర్కర్స్, గిగ్గు వర్కర్స్ జొమాటో, స్విగ్గి , రాపిడో ,ఓలా , ఉబర్ వంటి ఆన్లైన్ ఆర్డర్స్ లో పనిచేసేటువంటి వ్యక్తుల యొక్క విషయాలను నమోదు చేసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లోకేష్ మరియు మేనేజర్ సంపత్ రెడ్డి ఎంపీఎస్ఓ తిరుపతి, కార్పొరేటర్ అన్నారం శ్రీనివాస్, మున్సిపల్ వార్డ్ ఆఫీసర్ రోజా మరియు మున్సిపల్ బిల్ కలెక్టర్ ముంజ రమేష్ గౌడ్, మరియు మున్సిపల్ మెప్మాసెక్షన్ సిబ్బందివరాల శోభ ఆర్పీ పోసు. మంజులమున్సిపల్సిబ్బంది తదితరులుపాల్గొన్నారు

## లారీ ఢీకొని యువకుడు మృతి



**రామగిరి, జూన్ 05 (ప్రజాజ్యోతి):** రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని కల్వచర్ల గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, కల్వచర్ల గ్రామానికి చెందిన మారుపాక రమేష్ (41) గురువారం సాయంత్రం తన బైక్‌పై పెద్దపల్లిలోని సోదరి ఇంటికి వెళ్తుండగా బొక్కల వాగు సమీపంలో ఎదురుగా వస్తున్న లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రమేష్ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. లారీ డ్రైవర్ నిర్లక్ష్యంగా, అతివేగంగా వాహనం నడపడం వల్లే ప్రమాదం జరిగిందని మృతుడి సోదరుడు మారుపాక రాజేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు రామగిరి ఎస్సై తెలిపారు. ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది.

# కరీంనగర్‌లో ఘనంగా రాజీవ్ గాంధీ కాంస్య విగ్రహావిష్కరణ



## హాజరైన టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**కరీంనగర్, జూన్ 5 (ప్రజాజ్యోతి):** కరీంనగర్ నగరంలోని రాజీవ్ చౌక్‌లో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ కాంస్య విగ్రహాన్ని శుక్రవారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ గౌడ్, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగాటీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ, ఇందిరా గాంధీల త్యాగస్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. దేశ సమగ్ర అభివృద్ధి, ప్రజాసేవలో వారి పాత్ర చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ దేశంలో సాంకేతిక విప్లవానికి పునాది వేసిన నాయకుడు రాజీవ్ గాంధీయేనని అన్నారు. కంప్యూటర్లు, సమాచార సాంకేతిక రంగాల అభివృద్ధికి ఆయన చేసిన కృషి దేశ ప్రగతికి దోహదపడిందన్నారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. ప్రజాసేవ కోసం ప్రాణత్యాగం చేసిన కుటుంబం కాంగ్రెస్ కుటుంబమని, దేశాభివృద్ధికి ఆ కుటుంబం చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 1994లో ఎన్నో పోరాటాల మధ్య రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. రాజీవ్ గాంధీ కలలుగన్న డిజిటల్ ఇండియాను కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచనలతోనే దేశం ముందుకు తీసుకెళ్తోందన్నారు. కాంగ్రెస్ నగర అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించిన ఘనత రాజీవ్ గాంధీదేనని గుర్తు చేశారు. సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రాజీవ్ చౌక్ సుందరీకరణలో భాగంగా విగ్రహం ఏర్పాటు కావడం సంతోషకరమన్నారు. మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ శ్రీలంకలో శాంతి స్థాపన కోసం రాజీవ్ గాంధీ చేసిన కృషి దేశ చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నేతలకు ఘన స్వాగతం పలికారు. రాజీవ్ గాంధీ సేవలను స్మరించుకుంటూ ఆయనకు నివాళులర్పించారు.



# సైదాపూర్‌లో ఏసీబీ దాడులు. రూ. 10 వేల లంచం తీసుకుంటూ సర్వేయర్, ప్రైవేట్ వ్యక్తుల అరెస్ట్

## – హద్దులు చూపడానికి లంచం.. కటకటాల్లోకి సైదాపూర్ మండల సర్వేయర్!

సైదాపూర్, జూన్ 5, (ప్రజా జ్యోతి) సైదాపూర్ మండల సర్వేయర్ కుమారస్వామి, లంచం తీసుకుంటుండగా అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. భీమదేవరపల్లి మండలం, మాణిక్యాపూర్ గ్రామానికి చెందిన చుంచు మహేందర్ అనే రైతుకు సైదాపూర్ మండలం గుండ్లపల్లి శివారులో 3 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. ఆ భూమిని సర్వే చేసి, హద్దులు చూపించేందుకు సర్వేయర్ కుమారస్వామి రూ. 25,000 లంచం డిమాండ్ చేశారు. ఈ క్రమంలో బాధితుడు మొదట రూ. 5,000 లను యూపీఐ (ఖు×) ద్వారా చెల్లించగా, ఆ తర్వాత సర్వేయర్ తన ప్రైవేట్ అసిస్టెంట్ వంగా విహిత్ రెడ్డి ద్వారా మరో రూ. 10,000 వసూలు చేశారు. మిగిలిన రూ. 10,000 కోసం సర్వేయర్ వేధిస్తుండటంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించారు. బాధితుని ఫిర్యాదు మేరకు ఏసీబీ డీఎస్పీ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో అధికారులు పక్కా ప్రణాళికతో. శుక్రవారం మండలంలోని సోమారం చౌరస్తా వద్ద, సర్వేయర్ సూచన మేరకు ప్రైవేట్ అసిస్టెంట్ తీగల రాజేష్ ఆ రూ. 10,000 తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడి చేశారు. రసాయనాలు పూసిన నగదును స్వాధీనం చేసుకున్న అధికారులు, నిందితులను రెడ్



హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు సర్వేయర్ కుమారస్వామితో పాటు, లంచం వసూలు చేయడంలో సహకరించిన ప్రైవేట్ వ్యక్తులు తీగల రాజేష్, వంగా విహిత్ రెడ్డిలను ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. నిందితులను కరీంనగర్‌లోని ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానంలో హాజరుపరచనున్నారు. ఈ దాడిలో ఏసీబీ ఎస్సైలు పూర్ణచందర్, నవీన్ కుమార్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## బదిలీపై వెళుతున్న ఏ.ఈ.వో కు ఘన సన్మానం



**ఇల్లంతకుంట జూన్ 5 (ప్రజజ్యోతి)**గత 13 సంవత్సరాలుగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలో ఏ.ఈ.వో (వ్యవసాయ విస్తరణ అధికారిగా) గా పనిచేసి బదిలీపై తంగలపల్లి కి వెళుతున్న అవునురి గంగా ను ఇల్లంతకుంట గ్రామ సర్పంచ్ మామిడి రాజు, గ్రామ పంచాయతీ పాలకవర్గం, రైతుల ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆవునూరి గంగా మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాలుగా తనకు సహకరించిన ఇల్లంతకుంట క్లస్టర్ రైతులకు, ప్రజాప్రతినిధులకు, ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ పాలకవర్గ సభ్యులు, రైతులు, వివోఏ లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి ప్రజలందరినీ చల్లంగా చూడు తల్లి

**– విప్పు చింతకుంట విజయ రమణారావు.**



**కాల్వ శ్రీరాంపూర్ జూన్ 5 ప్రజా జ్యోతి** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామంలో ముదిరాజ్ కులస్తులు చేపట్టిన పెద్దమ్మ తల్లి బోనాల మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విప్పు పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు శుక్రవారం రోజున హాజరై ప్రత్యేక పూజలు చేపట్టారు ఆయనతో పాటు మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ తో పాటు పలువురిని ముదిరాజ్ కులస్తులు శాలువాలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజనవేనసదయ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి సర్పంచ్ లు రేకుల జ్యోతి రఘు బంగారు రమేష్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు యండి మునీర్ ఉప సర్పంచ్ మేడి అశోక్ తదితరులు పాల్గొన్నారు నాయకులు

## పెద్దమ్మ తల్లి ప్రజలందరినీ చల్లంగా చూడు తల్లి

**– విప్పు చింతకుంట విజయ రమణారావు.**



**కాల్వ శ్రీరాంపూర్ జూన్ 5 ప్రజా జ్యోతి** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామంలో ముదిరాజ్ కులస్తులు చేపట్టిన పెద్దమ్మ తల్లి బోనాల మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విప్పు పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు శుక్రవారం రోజున హాజరై ప్రత్యేక పూజలు చేపట్టారు ఆయనతో పాటు మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ తో పాటు పలువురిని ముదిరాజ్ కులస్తులు శాలువాలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజనవేనసదయ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి సర్పంచ్ లు రేకుల జ్యోతి రఘు బంగారు రమేష్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు యండి మునీర్ ఉప సర్పంచ్ మేడి అశోక్ తదితరులు పాల్గొన్నారు

## ఆపన్న హస్తం కోసం ఎదురు చూపులు,

### ఆర్థిక సాయం కోసం అర్థిస్తున్న చేతులు,



ఎండపల్లి జూన్ 5 ప్రజా జ్యోతి నిరుపేద కుటుంబం ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తోంది. జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని గుల్లకోట గ్రామానికి చెందిన మద్రిపల్లి నాగలక్ష్మి రెండు రోజుల క్రితం పాము కాటుకు గురై ,ప్రస్తుతం జగిత్యాల లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది,మెరుగైన చికిత్స కోసం స్థోమత లేకపోయినా అప్పు సప్పు చేసి ప్రత్యేక వైద్య నిపుణులను సంప్రదించారు.మెరుగైన చికిత్స ఖరీదైన వైద్యం అందించాలని వైద్యులు సూచించారు, రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబ పరిస్థితి,వారిది అభయమిచ్చేందుకు ఆపన్న హస్తం కోసం ఆ పేద కుటుంబం ఎదురుచూస్తుంది, సాయం చేసేవారు ఈ క్రింది ఫోన్ నెంబర్ 9949825340 ఫోన్ పే అలాగే గూగుల్ పే చేసి,తమకు తోచిన విధంగా సహకరించాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## రైస్ మిల్లుల్లో ధాన్యం అన్లోడింగ్ వేగవంతం చేయాలి

### – అదనపు కలెక్టర్ బి.ఎస్. లత



భీమారం జూన్ 5 ప్రజా జ్యోతి భీమారం మండలంలోని గంగా భవాని ఇండస్ట్రీస్, ం ం గా ఎ ా ం్ గ్రామంలోని చైతన్య ఇండస్ట్రీస్ రైస్ మిల్లులను జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్. లత శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మిల్లర్లతో మాట్లాడుతూ ధాన్యంతో వచ్చిన లారీలను 24 గంటల్లోగా అన్లోడ్ చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. హమాలీల కొరత లేకుండా అవసరమైన సంఖ్యలో కార్మికులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లు సజావుగా, వేగవంతంగా జరిగేలా అధికారులు, మిల్లర్లు సమన్వ యంతో పనిచేయాలని పేర్కొన్నారు. అన్లోడింగ్ ప్రక్రియలో అలస త్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు . తనిఖీల్లో తహసీల్దార్ వరదన్ , డీటీ స్వప్న , సంబంధిత శాఖల అధి కారులు, సిబ్బంది, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## వృద్ధుడు ఉరి వేసుకొని ఆత్మహత్య



గొల్లపెల్లి జూన్ 05 (ప్రజాజ్యోతి) గొల్లపల్లి మండలం వెన్గుమట్ల గ్రామానికి చెందిన 70 సంవత్సరాల అనే వృద్ధుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలం లో చోటుచేసుకుంది వివరాలోకి వెళ్తే గొల్లపల్లి మండలం వెన్గుమట్ల గ్రామానికి చెందిన ఐతేనేని పోచయ్య 70సంవత్సరాలు తండ్రి నరసయ్య అనే అతడు గత నాలుగు సంవత్సరాలుగా మానసిక మరియు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు శుక్రవారం ఉదయం సుమారు 05.00 గంటల సమయంలో తన ఇంటి ముందు ఉన్న రేకుల షెడ్డు వాసంకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషయమై మృతుని భార్య ఐతేనేని లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు గొల్లపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగింది మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి తదుపరి విచారణ కొనసాగుతోంది అని ఎస్సై ఎం కృష్ణసాగర్ రెడ్డి తెలిపారు

# ఉత్సాహంగా గౌరెల్లి లక్ష్మణరావు స్మారక క్రికెట్ ప్రీమియర్ లీగ్

### – విజేతలకు మెమొంటో అందించిన తహశీల్దార్ అనిల్ కుమార్,



ఎండపల్లి, జూన్ 5 ,ప్రజా జ్యోతి కీర్తి శేషులు గౌరెల్లి లక్ష్మణరావు స్మారకార్థం ,జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొత్తపేట లో క్రికెట్ ప్రీమియర్ లీగ్,వారి బంధువుల,సమక్షంలో గ్రామ సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న క్రికెట్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్లో 10 జట్లు పాల్గొనడం జరిగింది. శుక్రవారం జరిగిన ఫైనల్ మ్యాచ్ లో రమేష్ టీమ్ అద్భుతమైన విజయంతో విజేతగా నిలిచి మొదటి బహుమతిని 5000 రూపాయలు అందుకోగా,రెండవ బహుమతి ప్రదీప్ టీమ్ 3000 రూపాయలు అందుకున్నారు,ఈ మ్యాచ్ కి ముఖ్య అతిథులుగా ఎండపల్లి మండల తహశీల్దార్ ఎల్ల అనిల్ కుమార్ హాజరై క్రీడాకారులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులు గ్రామస్థాయి నుంచి క్రీడలలో రాణిస్తూ మండల ఢజిల్లా రాష్ట్రస్థాయి అలాగే దేశ స్థాయికి తయారు కావాలని ఆకాంక్షిస్తూ, అలాగే గ్రామ సర్పంచ్ జీ రెడ్డి మహేందర్ రెడ్డి గురించి మాట్లాడుతూ మీ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ యువతకు మంచి ఆదర్శంగా నిలుస్తూ మిమ్మల్ని క్రీడలలో ప్రోత్సహిస్తూ అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోతున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ, యువత చదువుతోపాటు క్రీడలలో రాణించి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఆలయ కమిటీ చైర్మన్ గోపాల్ రావు, గ్రామస్తులు క్రీడా అభిమానులు క్రీడాకారులు, పాల్గొన్నారు

# ఇస్రో విజ్ఞాన యాత్ర దాతలకు ఘన సన్మానం



మేడిపల్లి జూన్ 5 ప్రజా జ్యోతి మేడిపల్లి మండల ప్రభుత్వ పాఠశాలల నుంచి ఎస్ఎస్సీ మార్చి--2026 పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను కేరళలోని విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్కు విమానంలో తీసుకెళ్లిన దాతలను జిల్లా విద్యాశాఖ అధికారి కె. రాము ఘనంగా సన్మానించారు. గౌరవ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సూచన మేరకు, మన ఊరు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏనుగు రమేష్రెడ్డి, చేపూరి నాగరాజు, బొంగొని రాజా గౌడ్, షేరు నగేష్, తేలు నరేష్, వెల్మ నవీన్ రెడ్డి ఆర్థిక సహకారంతో ఈ విజ్ఞాన యాత్ర నిర్వహించారు. యాత్రలో భాగంగా విద్యార్థులు ఇస్రో నిర్వహించిన =ం-200 సౌండింగ్ రాకెట్ ప్రయోగాన్ని ప్రత్యక్షంగా వీక్షించడంతో పాటు స్పేస్ సైన్స్ మ్యూజియంను సందర్శించి భారత అంతరిక్ష రంగ అభివృద్ధిపై అవగాహన పొందారు. హైదరాబాద్ నుంచి తిరువనంతపురం వరకు చేసిన తొలి విమాన ప్రయాణం జీవితాంతం గుర్తుండిపోతుందని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డీఈఓ కె. రాము మాట్లాడుతూ, తెలంగాణలో విద్యార్థులకు విమాన ప్రయాణంతో కూడిన ఇలాంటి విజ్ఞాన యాత్రలు నిర్వహించడం నూతన ఒరవడికి నాంది అని అన్నారు. భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఆకుల లక్ష్మీనర్సయ్య , కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ హమీద్, మేడిపల్లి సర్పంచ్ మకిలి దాసు, మార్కెట్ కమిటీ చైర్మన్ వినోద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అమ్మ పేరు మీద ఒక మొక్క.. రామాజీపేటలో మొక్కల నాటకం



రాయికల్, జూన్ 05 (ప్రజా జ్యోతి) భారత ప్రధాని నరేంద్ర మోదీ 12 సంవత్సరాల సుపరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా పిలుపు మేరకు నిర్వహిస్తున్న "అమ్మ పేరు మీద ఒక మొక్క" కార్యక్రమంలో భాగంగా రామాజీపేట గ్రామంలో మొక్కల నాటకం చేపట్టారు. భారతీయ జనతా పార్టీ మండల శాఖ, గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామంలోని పలు ప్రాంతాల్లో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆకుల మహేష్, మండల ఉపాధ్యక్షులు వట్టిమల్ల శ్రీనివాస్, గ్రామ శాఖ బూత్ అధ్యక్షులు గడ్డం మల్లారెడ్డి, పల్లికొండ రవికిరణ్, వార్డు సభ్యులు కంటె భూమేష్, ముఖ్య నాయకులు ఆర్మూర్ నరేందర్, ఆర్మూర్ రాజు, తోకల నరేష్, ఎర్రరెడ్డి, పల్లికొండ నవీన్, ఎనుగంటి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఇటిక్యాల గంగాదేవి పార్క్‌లో మొక్కల నాటిన ఫారెస్ట్ అధికారులు..



రాయికల్, జూన్ 05 (ప్రజా జ్యోతి) ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలోని గంగాదేవి పార్క్‌లో శుక్రవారం రోజున రాయికల్ అటవీశాఖ ఆధ్వర్యంలో మొక్కల నాటడం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు, గ్రామస్థులు కలిసి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్వో భూమేశ్వర్ మాట్లాడుతూ.. చెట్ల పెంపకం ద్వారా భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్, ఉప సర్పంచ్ నాగిరెడ్డి సాయిరెడ్డి, కార్యదర్శి రాజేష్, కన పర్తి శ్రీనివాస్, ప్రకృతి ప్రేమికుడు సుంకిశాల సత్తయ్య గౌడ్ అటవీశాఖ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# రాయికల్‌లో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం



**రాయికల్, జూన్ 05 (ప్రజా జ్యోతి)** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతిమ ఫౌండేషన్, జిఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిన్న జీయర్ స్వామి ట్రస్ట్ భవనంలో స్వయం ఉపాధి శిక్షణ పొందుతున్న యువతీ, యువకులు మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మూడవ వార్డు కౌన్సిలర్ రాకేష్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, పెరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం ఒక ఉద్యమంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తేనే భవిష్యత్ తరాలకు పచ్చదనంతో కూడిన ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించగలమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీధర్ రెడ్డి,ప్రతిమ ఫౌండేషన్ ఆర్గనైజర్లు రఘుపతి,శ్యామల,జిఎంఆర్ సిబ్బంది ప్రమోద్, నాగేందర్, చిరంజీవి,కృష్ణవేణి,వనిత, శిక్షణార్థులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి సీపీఆర్,ఏఈడీపై అవగాహన అవసరం

**– డాక్టర్ సీహెచ్ పరశురాం**





**రాయికల్, జూన్ 05 (ప్రజా జ్యోతి)** అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడడంలో సీపీఆర్ (కార్డియో పల్మనరీ రిసస్సిటేషన్), ఏఈడీ (ఆటోమేటెడ్ ఎక్స్‌టర్నల్ డిఫిబ్రిలేటర్) కీలక పాత్ర పోషిస్తాయని ప్రతిమ ప్రోగ్రాం మేనేజర్ స్కిల్స్ సిమ్యులేషన్ సీహెచ్ పరశురాం అన్నారు. ప్రతిమ ఫౌండేషన్, జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ సంయుక్తంగా నిరుద్యోగ యువతకు అందిస్తున్న హోం ఎయిడ్ హెల్త్, టైలరింగ్,ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్ కోర్సుల్లో శిక్షణ పొందుతున్న యువతీ యువకులకు శుక్రవారం సీపీఆర్,ఏఈడీ వినియోగంపై అవగాహన కల్పిస్తూ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గుండె అకస్మాత్తుగా పనిచేయడం ఆగిపోయిన సమయం లో అంబులెన్స్ వచ్చే వరకు సీపీఆర్ అందించడం ద్వారా బాధితుడి ప్రాణాలను కాపాడే అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. అలాగే ఏఈడీ పరికరం గుండె స్పందనను విశ్లేషించి అవసరమైతే విద్యుత్ షాక్ అందించడం ద్వారా సాధారణ గుండె స్పందనను పునరుద్ధరించడంలో సహాయపడుతుందని వివరించారు. ఏఈడీ పరికరాలు సాధారణ ప్రజలు కూడా వినియోగించగలిగేలా రూపొందించబడ్డాయని,అత్యవసర సమయాల్లో ఇవి ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. సీపీఆర్‌తో పాటు ఏఈడీని సమయానికి వినియోగిస్తే బాధితుడి ప్రాణాలు నిలబెట్టే అవకాశాలు రెట్టింపు లేదా అంతకంటే ఎక్కువగా పెరుగుతాయని చెప్పారు. పాఠశాలలు ,కళాశాలలు, కార్యాలయాలు,ప్రజా ప్రదేశాల్లో ఏఈడీ పరికరాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ సీపీఆర్, ఏఈడీ వినియోగంపై శిక్షణ పొందాలని, ప్రాణాలను కాపాడే ఈ నైపుణ్యాలను నేర్చుకోవడం సామాజిక బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిఎంఆర్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం. మహేష్, ప్రతిమ ఫౌండేషన్ ప్రోగ్రాం మేనేజర్ గీతారెడ్డి, ఆర్గనైజర్ రఘుపతి,శ్యామల, సిబ్బంది ప్రమోద్,నాగేందర్,చిరంజీవి, కృష్ణవేణి, వనిత పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదం లో మహిళ మృతి,



**ఎండపల్లి, జూన్ 5 ప్రజా జ్యోతి** రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది, వెల్గటూర్ ఎస్సై పి ఉదయ్ కుమార్ కథనం మేరకు ఎండపల్లి మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన , పత్తిపాక ,(మీసా) మునిలత ( 34) తన అవసరాల నిమిత్తం రాజారంపల్లి గ్రామానికి వెళ్లి, వివేకానంద కూడలి సమీపంలో రోడ్డు దాటుతుండగా ,అదే సమయాన జగిత్యాల నుండి బసంత్ నగర్ వైపు వెళ్తున్నాట్రా21ే 6772 నెంబర్ గల లారీ నడుపుతున్న పాలకుర్తి గ్రామానికి చెందిన మాదాసు కొమురయ్య తన లారి ని అజాగ్రత్తగా,అతివేగంగా నడిపి మునిలత ను ఢీకొట్టగా తన తలకు,ఇతర చోట్ల బలమైన గాయాలు కావడంతో, చికిత్స నిమిత్తం అంబులెన్సు లో ప్రభుత్వ ఆసుపత్రి, జగిత్యాల కి తరలించగా అక్కడ వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించగా , చర్లపల్లి కి చెందిన ఆమె తల్లి పత్తిపాక లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు,దర్యాప్తు లో భాగంగా మృతదేహానికి పోస్ట్ మార్టం నిర్వహించడం జరిగిందని పోలీసులు తెలిపారు,

# మేడిపల్లిలో ముదిరాజ్ జెండా, కండువాల ఆవిష్కరణ




**మేడిపల్లి జూన్ 5 ప్రజా జ్యోతి**మేడిపల్లి మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ముదిరాజ్ జెండా మరియు కండువాల ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం జరగనున్న పెద్దమ్మ పండుగను వైభవంగా నిర్వహించాలని నిర్ణయించారు. ముదిరాజ్ సంఘం ఐక్యతతో మరిన్ని సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతి ఐక్యతను చాటిచెప్పారు.

# ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**చొప్పదండి, జూన్ 5 ( ప్రజాజ్యోతి):** చొప్పదండి శాసన సభ్యులు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మేడిపల్లి సత్యం 46వ జన్మదినోత్సవం స్థానిక ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నిజానపురం చందు కేక్ కట్ చేసి, ఉచిత రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి రక్తదానం చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో నిజానపురం చందు ఆధ్వర్యం లో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేసి మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమం లో మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పేరుమండ్ల మానస గంగయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటి రెడ్డి పద్మాకర్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పురం రాజేశం,మండలం లోని వివిధ గ్రామాల సర్పంచులు,మున్సిపల్ కౌన్సిలర్లు,ఉప సర్పంచులు,వార్డ్ సభ్యులు మార్కెట్ కమిటీ పాలక వర్గం,గ్రామ శాఖ అధ్యక్షులు,కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# బొప్పాపూర్ మాజీ సర్పంచ్ విజయలక్ష్మి జ్ఞాపకార్థం గ్లాసులు ప్లేట్లు వితరణ

**- పర్యావరణ దినోత్సవ సందర్భంగా.....**



**ఎల్లారెడ్డిపేట జూన్ 5 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో గత వారం రోజుల క్రితం మాజీ సర్పంచ్ బొప్పాపూర్ మార్పు విజయలక్ష్మి స్వర్గస్తురాలైన పిదప వారి జ్ఞాపకార్థం కుమారులు ప్రశాంత్ ,శ్రీకాంత్, రాజిరెడ్డిలు పర్యావరణ పరిరక్షణలో భాగంగా గ్రామానికి 2500 స్టీల్ ప్లేట్లు ,2500 గ్లాసులను గ్రామపంచాయతీకి వారి కుమారులు కుటుంబ సభ్య అందజేశారు. ప్లాస్టిక్ వాడకం వల్ల నీరు, గాలి, ఆరోగ్యం పై విష ప్రభావం పడుతున్నాయని "ప్రపంచ పర్యావరణ దినోత్సవం "సందర్భంగా గ్రామ సర్పంచి ఇల్లెందుల గీతాంజలి శ్రీనివాసరెడ్డి ,ఉపసర్పంచ్ కొండాపూర్ వెంకటరెడ్డి ,పాలకవర్గ మరియు గ్రామస్తులు సమక్షంలో గ్రామ సభ నిర్వహించి గ్రామస్తులకు ప్లేట్ల గ్లాసులను అందజేశారు.